JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి | ఆదివారం 06-09-2026
Medchal - Malkajgiri | Sunday 06-09-2026
Follow: jayabherinews
సంపుటి : 03 | సంచిక : 97
పేజీలు : 8 | వెల : 5
Vol. 03 | Issue 97 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889 call me
jayabheripaper@gmail.com

## సిలబస్ దాటి ఆలోచించండి
# బాల్యాన్ని కాపాడండి



- గిరిజన బిడ్డలకు భరోసా, ఆరోగ్యంపై చైతన్యం
- జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలతో మోదీ
- కేవలం సిలబస్ బోధనకే పరిమితం కాకుండా విద్యార్థులలోని ప్రతిభను వెలికితీస్తూ వారిలో బాల్యం చనిపోకుండా కాపాడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం

జయభేరి, న్యూఢిల్లీ :

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలోని తన అధికారిక నివాసంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలతో ప్రధాని ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ ఆత్మీయ కలయికలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి అందించిన విశిష్ట సేవలను ఆయన స్మరించుకున్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు తమ తరగతి గదుల్లో అమలు చేస్తున్న వినూత్న విద్యాబోధన పద్ధతులను ప్రధానితో పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని చేసిన చమత్కారాలు హాలులో నవ్వుల పువ్వులు పూయించాయి. పిల్లలకు ఇంటర్వ్యూలు చేయడం నేర్పిస్తున్నానని ఓ ఉపాధ్యాయురాలు చెప్పగా.. "అలాగైతే మీ పిల్లలు ఇంట్లో తల్లిదండ్రులను కూడా వంట ఎందుకు చేశారంటూ ప్రశ్నిస్తున్నారా?" అని మోదీ సరదాగా వ్యాఖ్యానించారు. అలాగే విద్యార్థులకు పబ్లిక్ స్పీకింగ్ నేర్పించే మరో టీచర్‌ను ఉద్దేశించి.. "నేను మీ స్టూడెంట్‌ని అనుకుంటే, మంచి వక్తగా ఎదగడానికి నాకు ఎలాంటి

...మిగతాది 2 లో



# రెండేళ్లు ఓపిక పట్టండి

వచ్చే రెండేళ్లు సహకరిస్తే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. కొడంగల్ ప్రభుత్వ కాలేజీలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనకు రెండేళ్లు సమయం ఇస్తే.. ఇంక్రిమెంట్లు, పీఆర్సీ సహా ఉపాధ్యాయుల అన్ని సమస్యలను పరిష్కరిస్తామని మాట ఇచ్చారు. మాట తప్పితే వచ్చే ఎన్నికలలో తనకు మార్కులు వేసే నిర్ణయం కూడా ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంటుందని గుర్తు చేశారు.

- సమస్యలన్నీ పరిష్కరిస్తా..
- ఉపాధ్యాయులకు సీఎం రేవంత్ రెడ్డి హామీ

జయభేరి, హైదరాబాద్ :

రెండు సంవత్సరాలు సహకరిస్తే.. రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. రెండేళ్లు వెసలుబాటు కల్పిస్తే పీఆర్సీ, ఇంక్రిమెంట్ల వంటి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.తెలంగాణ విద్యా వ్యవస్థను భారతదేశానికి ఒక దిక్సూచిలా నిలబెట్టడానికి ఉపాధ్యాయులంతా సహకరించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. కొడంగల్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి.. ఆర్థిక వెసులుబాటును అనుసరించి ఉద్యోగుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మిగతా శాఖలతో పోల్చితే విద్యా శాఖ ఆదర్శంగా నిలబడాలన్న సీఎం.. రెండేళ్ల సమయం ఇస్తే సమస్యలన్నింటినీ సామరస్యంగా, అడక్కుండానే పరిష్కరించే బాధ్యత తనది స్పష్టం చేశారు. తెలంగాణ విద్యా వ్యవస్థను భారతదేశానికి ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుదామన్న రేవంత్ రెడ్డి.. అందుకు కథానాయకులు ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ సర్వీసులో 30 ఏళ్లకు పైగా సేవలందిస్తారని... రాజకీయ నాయకులుగా తాము ప్రతి ఐదేళ్లకు ఒకసారి వారి ముందుకు పరీక్షలు రాయాల్సిందేనని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తాను చేయలేకపోతే.. ఎన్నికల పరీక్షల్లో తనకు మార్కులు వేసే నిర్ణయం కూడా ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని అన్నారు.

...మిగతాది 2 లో

# మంత్రిని బర్తరఫ్ చేయడం కాదు

- కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం కొనసాగిస్తాం
- కేటీఆర్ సంచలనం

జయభేరి, కరీంనగర్ :




కొండా సురేఖ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారుతోంది. కాంగ్రెస్ పైన విపక్ష పార్టీలకు అస్త్రంగా మారింది. అధికార పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాల పైన విపక్ష నేత లు స్పందిస్తున్నారు. సురేఖ సైతం కాంగ్రెస్ లోనే ఉంటానని చెబుతున్నా.. ప్రత్యామ్నాయ మార్గం చూస్తున్నారనే చర్చ సాగుతోంది. ఇదే సమయంలో సురేఖ వ్యవహారం పైన కేటీఆర్ పరోక్షంగా స్పందించారు. కీలక వ్యాఖ్యలు చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ లక్ష్యంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. కీలక అంశాలను ప్రస్తావించారు. యూత్ డిక్లరేషన్‌లో 24 హామీలు ఇచ్చారు.. ఒక్కటంటే ఒక్కటి అమలు కూడా చేయలేదని అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. కరీంనగర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసనలో పాల్గొన్నారు. 100 రోజుల్లో అన్నీ అమలు చేస్తామని డైలాగులు కొట్టారు.. 1000 రోజులు అయిపోయింది.. 100 రోజులకు 10 రెట్లయింది.. ఏం చేసారంటే సమాధానం లేదన్నారు. తిన్నది అరగక కేసీఆర్ రాజీనామా చేయాలని తీట మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ రాజీనామా చేయాలా.. మీరా అంటూ ప్రశ్నించారు. ఒక్క మంత్రిని బర్తరఫ్

...మిగతాది 2 లో

# కేసీఆర్ వచ్చేది.. మా ప్రభుత్వమే

- పదేళ్లు మా ప్రభుత్వమే.. 2024 నుంచి 2034 వరకు రెండు సార్లు ఇందిరమ్మ రాజ్యం
- వచ్చే ఎన్నికల్లో తేల్చుకుందాం.. కేసీఆర్
- కేసీఆర్ ఏ నాడైనా ఆడబిడ్డలను పట్టించుకున్నాడా..?
- నల్గొండ జిల్లా కాంగ్రెస్ ఖిల్లా అని నిరూపించారు
- నకిరేకల్ సభలో సీఎం రేవంత్ రెడ్డి



జయభేరి, నల్గొండ జిల్లా :

నకిరేకల్ కాంగ్రెస్ ఖిల్లా అని వేలాది మందితో వేముల వీరేశం బహిరంగ సభ తో చూపించారు. కాంగ్రెస్ కోసం ప్రాణాలు ఇచ్చే కార్యకర్తలతో పాటు ఇందిరమ్మ చీరలతో ఆడబిడ్డలు వేలాదిగా వచ్చి ఆశ్వీరధించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తి చేసుకుంది. 1000 రోజుల్లో అద్భుతమైన పథకాలను తీసుకువస్తే కొంత మంది దుర్మార్గులు, సన్నాసులు ప్రభుత్వం ఫైయిల్ అయిందంటున్నారు. ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని ఊరూరా తిరుగుతున్నాడు. పండుగ పూట వచ్చే గంగిరెద్దుల్లా తిరుగుతు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. పదేళ్ల ఆ నాటి పాలన, 1000 రోజుల మా పాలనను బేరీజు వేసుకుని చూడాలి. వెయ్యి రోజుల ప్రజా పాలనలో

...మిగతాది 2 లో

# తెలివిగా కొట్టేశారు

నర్మల్‌గా బంగారం లేదా డబ్బులు కాజేసే వారిని చూసుంటాం.. కానీ వీళ్ల టార్గెట్ మాత్రం కాస్ట్లీ సిగరెట్లు.. అవును పక్కా ప్లాన్‌తో వేరే రాష్ట్రం నుంచి వచ్చి మరీ సిగరెట్లు కాజేస్తున్నారు ఈ కేటుగాళ్లు. తాజాగా ఆదిలాబాద్‌లోని ఓ షాప్‌లో రూ.5 లక్షల విలువైన సిగరెట్ బాక్సులను మాయం చేశారు. అయితే స్కెచ్ అదిరిపోయినా, సీన్ రివర్స్ అయ్యింది. ఎక్కడైతే చేతివాటం చూపించారో, అక్కడే సొత్తు అమ్ముతూ అడ్డంగా బుక్కయ్యారు.


- అతి తెలివితో అడ్డంగా బుక్కయ్యారు
- ఒక్క కేసు కాదు.. ఏడు కేసుల లింక్

జయభేరి, ఆదిలాబాద్ :




రాత్రి వేళ షాపు మూసేశారు.. తాళాలు వేశారు.. అంతా సేఫ్ అనుకున్నారు. కానీ తెల్లారేసరికి షాపులోని లక్షల రూపాయల విలువైన సిగరెట్ బాక్సులు మాయమయ్యాయి. తాళాలు పగలగొట్టి లోపలికి చొరబడిన దొంగలు.. నగదుతో పాటు ఏకంగా రూ.5.35 లక్షల విలువైన సిగరెట్లను ఎత్తుకెళ్లారు. అయితే, చోరీ చేసిన సొత్తును అమ్మేందుకు మళ్లీ అదే ప్రాంతానికి రావడం, మరో షాపులో చోరీకి రెక్కీ నిర్వహించడంతో దొంగల ముఠా గుట్టు రట్టైంది. సిగరెట్ల కోసం రాష్ట్రాలు దాటొచ్చిన అంతర్రాష్ట్ర ముఠా బాగోతం బట్టబయలైంది. వివరాల్లోకి వెళ్తే.. ఆదిలాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ ప్రాంతంలోని ఓ సిగరెట్ షాప్‌ను నిందితులు టార్గెట్ చేశారు. ముందుగా షాప్ వద్ద రెక్కీ నిర్వహించారు. రాత్రి సమయం చూసుకుని గడ్డపారతో షాప్ తాళాలు పగలగొట్టారు. లోపలికి వెళ్లి వివిధ రకాల సిగరెట్ బాక్సులతో పాటు కౌంటర్‌లో ఉన్న నగదుతో సహా మొత్తం రూ.5.35 లక్షల విలువైన సొత్తు కాజేశారు. ఇక చోరీ చేసిన సిగరెట్ బాక్సులను వెంటనే అమ్మేందుకు ప్లాన్ చేశారు. ఇందుకోసం హైదరాబాద్, పటాన్‌చెరులో

...మిగతాది 2 లో



# ఇదేందిరా.. ఇది ఆఫర్ ఇచ్చినట్టు ఉంది

- అందమైన అమ్మాయి కాల్ చేస్తే ఇలానే అనుకుంటున్నారా..
- అసలు మ్యాటర్ తెలిస్తే ఫ్యూజులు ఔట్..!
- నకిలీ ఐడీతో రూ.14.75 లక్షలు కాజేసిన మణికంధాన్ సెలమత్తు అరెస్ట్. సోషల్ మీడియా పరిచయాలపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచన..

2 లో

# ఆచార్య రత్న పురస్కారాలతో ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

**జయభేరి, మేడ్చల్, సెప్టెంబర్ 6:**

స్థానిక మైసమ్మగూడ పరిధిలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల (NRCM) ఆధ్వర్యంలో 'ఆచార్య రత్న పురస్కారాలు-2K26' రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రధానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెపిఎంజి డైరెక్టర్ రాజర్షి దాస్ గుప్త హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో గురువు పాత్ర ఎంతో గొప్పదని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అనిర్వచనీయమని కొనియాడారు. విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న నర్సింహారెడ్డి విద్యాసంస్థను అభినందించారు. కళాశాల కార్యదర్శి జె. త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ "గురువు లేని విద్య లేదు.. విద్య లేని సమాజం లేదు. నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తు" అని అన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. NRCM కేవలం ఇంజినీరింగ్ విద్యకే పరిమితం కాకుండా విలువలతో కూడిన విద్య, సామాజిక సేవకు కట్టుబడి ఉందన్నారు. 'ఆచార్య రత్న' పురస్కారం ఉపాధ్యాయ వృత్తి పట్ల తమకున్న గౌరవానికి ప్రతీక అని తెలిపారు. అనంతరం కళాశాల డైరెక్టర్ డా. ఏ. మోహన్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఉద్యోగం కాదని, అది ఒక తపస్సు అని పేర్కొన్నారు. విద్యార్థి జీవితానికి సరైన దిశ చూపించే తొలి దీపం గురువేనన్నారు.





సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా గూగుల్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాధనాలు వచ్చినా గురువు స్థానాన్ని ఏదీ భర్తీ చేయలేదన్నారు. విద్యార్థులకు పాఠాలతో పాటు జీవిత పాఠాలు నేర్పేది గురువేనని తెలిపారు. విద్యార్థులను కేవలం ఇంజినీర్లుగా కాకుండా సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే NRCM లక్ష్యమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్. లోకానాథం మాట్లాడుతూ డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఆయన స్ఫూర్తితోనే 'ఆచార్య రత్న' పురస్కారాలను అందిస్తున్నామని తెలిపారు. మంచి ఉపాధ్యాయుడు తరగతి గదిలో పాఠాలు చెప్పడంతో పాటు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేలా తీర్చిదిద్దుతాడన్నారు. NRCMలో నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలకు ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ పురస్కారాల కోసం రాష్ట్రవ్యాప్తంగా 67 మంది ఉపాధ్యాయులు నమోదు చేసుకోగా, 22 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. పురస్కార గ్రహీతలు తమ బోధనా అనుభవాలను కార్యక్రమంలో పంచుకున్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జె. నర్సింహారెడ్డి, కార్యదర్శి జె. త్రిశూల్ రెడ్డి, కోశాధికారి జె. త్రిలోక్ రెడ్డి, డైరెక్టర్ డా. ఏ. మోహన్, ప్రిన్సిపాల్ డా. ఆర్. లోకానాథం, కార్యక్రమ కన్వీనర్ డా. జి.ఎస్. నవీన్ కుమార్, కోకన్వీనర్, డీన్ ICT శ్రీనివాస్, డీన్ అకాడమిక్స్ డా. ఆదిత్య వల్లి, డీన్ R&D డా. పి. దిలీప్ కుమార్ రెడ్డి, డీన్ IQAC ప్రొ. సాయి కిరణ్మయి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**జయభేరి, మెదక్, సెప్టెంబర్ 5 :**

సెప్టెంబర్ ఐదు గురుపూజోత్సవం సందర్భంగా నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొడపాక గ్రామంలో అత్యుత్తమ ఉపాధ్యాయులకు జిహెచ్ఎం సన్మానం చేశారు ఈ సందర్భంగా కొండవీటి ఆరోగ్యం ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో అభినందనీయమని కొనియాడారు మా పాఠశాలలో మంచి ఫలితాలు సాధించి, విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని వారి సేవలు మరువలేనివని కొనియాడారు. ఇలాంటి ఉపాధ్యాయులు మా పాఠశాల లో పనిచేయడం నాకు ఎంతో గర్వంగా ఉందని ప్రశంసించారు. స్థానిక సర్పంచ్ , మాట్లాడుతూ ఉత్తమ గురువుల శిక్షణలో అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరాలని తల్లిదండ్రులకు ,గ్రామానికి, మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఉపాధ్యాయ వృత్తి, అనేది మచ్చలేని వృత్తి నీతివంతమైన వృత్తిలో కొనసాగటం ఎంతో సంతో కరమైన దిగా భావించారు ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దటంలో గురువుల స్థానం గొప్పదని విద్యార్థులు వారి ఆదర్శాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. .2024 25. 202526 సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించారు పాపన్నపేట్ మండల స్థాయిలో జిల్లా స్థాయిలో విద్యార్థులు ప్రతిభ కనబరిచినారు. పిరియాడికల్ టేబుల్ సాధనలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవిత చరిత్ర గురించి చెప్తూ విద్యార్థులు, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని , ఎంత ఎదిగిన ఒదిగి ఉండాలని ఉత్తమ గురువు శిక్షణలో మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవాలని, తన కాళ్ళ మీద తను నిలబడే విధంగా మారాలని తనకు ఈ సమాజానికి దేశానికి గొప్ప పౌరుడుగా ఆదర్శవంతమైన వ్యక్తిగా తయారు కావాలని అభిలాషించారు. కొండవీటి ఆరోగ్యం ప్రధానోపాధ్యాయురాలు జడ్పీహెచ్ఎస్, ఎంపీ పి ఎస్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు

# అసెంబ్లీకి రాని కేసీఆర్ రాజీనామా చేయాలి..!

- వజ్రేష్‌యాదవ్, పరమేశ్వర్‌రెడ్డి డిమాండ్
- ఈసీఐఎల్‌లో కాంగ్రెస్ పార్టీ భారీ నిరసన ధర్నా

**జయభేరి, ఉప్పల్ :**



అసెంబ్లీకి రాని కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని వారు ఆరోపించారు.

శాసనసభకు రాకుండా, ప్రజల సమస్యలపై మాట్లాడకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌తో ఎవరికీ కూడా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1 నుంచి 5 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు శనివారం ఈసీఐఎల్ చౌరస్తాలో భారీ నిరసన ధర్నా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తోటకూర వజ్రేష్‌యాదవ్, మందుముల పరమేశ్వర్‌రెడ్డి విచ్చేసి మాట్లాడారు. కేసీఆర్‌కు ప్రతిపక్ష నేత హోదాలో జీతభత్యాల కోసం రూ.1.24కోట్లు, భద్రత, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు, ఇతర వసతుల కోసం మరో రూ. 21 కోట్లకు పైగా ప్రజాధనం ఖర్చు అవుతుందని ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్‌యాదవ్, మందుముల పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ప్రజాధనంతో ఫామ్ హౌస్‌కు పరిమితమైన కేసీఆర్‌కు ప్రధాన ప్రతిపక్ష నేతగా కొనసాగే అర్హత లేదన్నారు.

**నేటి నిరసన సభకు భారీగా తరలి రండి**

ఇదే డిమాండ్ తో ఈనెల 6న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే నిరసన సభను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్‌యాదవ్, మందుముల పరమేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఇందిరా పార్కు వద్ద జరిగే నిరసన సభకు ఉప్పల్ నియోజకవర్గం నుంచి పెద్దసంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి రావాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఎస్ సి సెల్, బీసీ సెల్, మైనారిటీగా, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, NSUI నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేడు చిన్నచింతకుంటకు ఎమ్మెల్యే జిఎంఆర్ రాక

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని చిన్నచింతకుంట మండల కేంద్రానికి ఆదివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) వస్తున్నారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద లబ్ధిదారులకు ట్రాన్స్ ఫార్మర్లను ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేయనున్నారు. కావున ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు హాజరుకావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే. వెంకటేష్ యాదవ్ కోరారు.

# పీర్జాదిగూడలో బీఆర్ఎస్ భారీ బైక్ ర్యాలీ

- ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు తక్షణమే విడుదల చేయాలి - మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**జయభేరి, మేడిపల్లి :**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ సమస్యలను గాలికొదిలేసిందని ఆరోపిస్తూ మేడ్చల్ నియోజకవర్గం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ పీర్జాడిగూడల్, మేడిపల్లి డివిజన్లలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి నాయకత్వంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదల, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ఈ ర్యాలీకి పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో విద్యారంగం పూర్తిగా కుదేలైందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే విద్యా సమస్యలను పరిష్కరిస్తామని, మెగా డీఎస్సీ నిర్వహిస్తామని హామీలిచ్చిన కాంగ్రెస్, పాలన మొదలై ఇన్ని రోజులవుతున్నా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు కాలేజీల్లో సర్టిఫికెట్లు అందక, తల్లిదండ్రులు ఆర్థిక భారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడటం తగదని హెచ్చరించారు. తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేసి జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోతే, రాబోయే రోజుల్లో విద్యార్థి లోకంతో కలిసి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కొడే పోచయ్య, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షుడు ప్రభు, సీనియర్ నాయకులు జావీద్ ఖాన్, ఆకుల మధుకర్, శ్యామల శ్రీనివాస్, యూబీఏ అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ, ఆంజనేయులు, బాలరాజు, కోనేటి వెంకట్, పింగళి జోగి రెడ్డి, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్, బుల్లెట్ శంకర్, జగన్ రెడ్డి, వీరమళ్ళ జగన్నాథం, శశిధర్ రెడ్డి, అశోక్, సతీష్, కిరణ్ నాయక్, పాశం నరేందర్ రెడ్డి, సోమేశ్, అక్షిత్, వెంకట్, నారాయణ రెడ్డి, అమర్ పటేల్, తిరుమలేష్, మధు,జమీర్, కిరణ్ గౌడ్, వారికల శ్రీనివాస్, చిరంజీవి, రమేష్, కైసర్, అనిల్, శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హోరెత్తిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ బైక్ ర్యాలీ..!



**జయభేరి, దేవరకద్ర :**

భూత్పూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన భారీ బైక్ ర్యాలీతో మండలం హోరెత్తింది. భారీ సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బైక్ ర్యాలీగా తరలివచ్చారు. ర్యాలీ సాగిన మార్గమంతా జై జిఎంఆర్ అన్న", "జిఎంఆర్ అన్న నాయకత్వం వర్ధిల్లాలి " అంటూ చేసిన నినాదాలతో భూత్పూర్ మారుమోగింది. యువత, కార్యకర్తల్లో ఉత్సాహం ఉరకలేసింది.ప్రజా పాలనకు 1000 రోజులు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన ఈ బైక్ ర్యాలీ కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న నమ్మకానికి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్)పై ఉన్న అభిమానం, ఆదరణకు ప్రతీకగా నిలిచింది.

# విద్యార్థులకు షూస్, బెల్టుల అందజేత

- గూరకొండలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ

**జయభేరి, దేవరకద్ర :**



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం గూరకొండలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూస్ మరియు బెల్టులను అందజేశారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. అలాగే స్థానిక సర్పంచ్ దంపతులను కూడా పాఠశాల తరఫున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, కార్యదర్శి, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేయండి

- అధికారులను కోరిన మాజీ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి



**జయభేరి, ఉప్పల్ :**

గణేష్ ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లను చేయాలని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి అధికారులను కోరారు. ఉప్పల్ లోని నల్ల చెరువు సమీపంలోని గణేష్ నిమజ్జన కొలనును శనివారం మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తులకు ఉత్సవాల, నిమజ్జన సమయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేలా ఏర్పాట్లను చేయాలని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఏఈ రాజ్ కుమార్, డిఈ వెన్నెల గౌడ్, సల్లా ప్రభాకర్ రెడ్డి, బర్ల కృష్ణ. పీరంబి, పేరమ్మ టునా మహారాణ. గార్లపల్లి శివప్రసాద్. సింగారం గురుమూర్తి. పెంచలమ్మ,చిన్న ఎర్రమా, భవాని, కాశిం, చెరుకు శ్రవణ్ గౌడ్. కరుణాకర్ గుప్త. భీమేష్, తెలకల రాజు రెడ్డి, రామ్ రెడ్డి, సతీష్, ఐలయ్య, రాము, కార్తీక్ రవి, దుర్గారెడ్డి నరేష్ యాదవ్ రాము యాదవ్, ఉపేందర్ యాదవ్, నంగి శ్రీనివాస్, విజేందర్ రాజు, విజయ్ కుమార్, సతీష్, నాయబ్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈసీఐఎల్‌లో కాంగ్రెస్ నిరసన ధర్నా

- అసెంబ్లీకి రాని కేసీఆర్ రాజీనామా చేయాలి - ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)




**జయభేరి, ఉప్పల్ :**

సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఈసీఐఎల్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బీరప్పగడ్డ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. కేసీఆర్ ప్రజా సమస్యలను పట్టించుకోకుండా అసెంబ్లీకి దూరంగా ఉండటం సరికాదని, ప్రధాన ప్రతిపక్ష నేతగా తన బాధ్యతలను నిర్వర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీకి హాజరుకాని కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. అలాగే సెప్టెంబర్ 6న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న నిరసన సభకు ఉప్పల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ సెల్‌ల నాయకులు, యూత్ కాంగ్రెస్, NSUI నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధిని విస్మరించిన బీఆర్ఎస్

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి
- అడ్డాకుల, మూసాపేట, భూత్పూర్ మండలాల్లో భారీ బైక్ ర్యాలీలు

జయభేరి, దేవరకద్ర :



గత పాలకులు అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఆరోపించారు.పదేళ్లలో బీఆర్ఎస్ చేయలేనివి.. వెయ్యి రోజుల్లో చేసి చూపించామని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అడ్డాకుల, మూసాపేట, భూత్పూర్ మండలాల్లో శనివారం నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండలాలలో ఏర్పాటుచేసిన సభల్లో ఎమ్మెల్యే ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి మండలం, ప్రతి గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉండి బీఆర్ఎస్ చేయలేనివి.. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల్లో చేసి చూపించింది అని అన్నారు. అడ్డాకుల మండలంలో కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డు, రూ.2.50 కోట్లతో బీటీ రోడ్లు, రూ.60 లక్షలతో కమ్యూనిటీ హాళ్లు, కందూర్ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో రూ.40 లక్షల అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. మూసాపేట మండలంలో రూ.8 కోట్లతో బీటీ రోడ్లు, పోల్కంపల్లి ప్రాంతంలో వోల్టేజ్ సమస్యకు పరిష్కారంగా రెండు సబ్‌స్టేషన్లు, రూ.50 లక్షలతో శివాలయ పునర్నిర్మాణ పనులు చేపట్టినట్లు వివరించారు. భూత్పూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.16 కోట్లు, భూత్పూర్ మండలంలోని గ్రామాలు, తండాలకు రూ.16 కోట్లతో బీటీ రోడ్లు, అమిస్తాపూర్, తాటికొండ, మదిగట్లలో కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. లంబాడా సోదరుల కోసం రూ.25 లక్షలతో బంజారా భవన్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. 3,500 ఇందిరమ్మ ఇళ్లు,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవరకద్ర నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. త్వరలో రెండో విడత ఇళ్లను కూడా మంజూరు చేస్తామని చెప్పారు.

అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. విద్యా.. వైద్య రంగాల్లోనూ ముందడుగు,దేవరకద్రలో 100 పడకల ఆసుపత్రి, కొత్తకోటలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. దేవరకద్రలో డిగ్రీ కాలేజ్, చిన్నచింతకుంటలో జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామన్నారు. 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్లతో రూ.2 లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఇచ్చిన హామీలను ఎంతవరకు అమలు చేసిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల్లో చేస్తుండటాన్ని జీర్ణించుకోలేక మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఫ్రస్టేషన్‌కు గురవుతున్నారని విమర్శించారు.మేము రాజకీయాల్లోకి వచ్చింది మీలాగా దోపిడీ చేయడానికి కాదు.. ప్రజలకు సేవ చేయడానికి. ప్రజలు గత పాలనను, ప్రస్తుత పాలనను బేరీజు వేసుకున్నారు. అందుకే వరుస ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు గట్టి సమాధానం చెప్పారని అన్నారు.బీఆర్ఎస్ నేతలు "రేపు వస్తాం.. ఎల్లుండి వస్తాం" అంటూ ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాదంటూ ఆ పార్టీ అధినేత కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలకు బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు.ప్రజల ఆశీస్సులతో రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, దేవరకద్రలో తాను రెండోసారి 50 వేల మెజార్టీతో విజయం సాధిస్తానని ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- గురు బ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వరహ ః గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః
- విద్యా వాలంటీర్స్ కి వేతనం ను అందించిన మాజీ కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి

జయభేరి, మేడిపల్లి :

ఉపాధ్యాయుల దినోత్సవం పునస్కరించుకొని మల్కాజ్గిరి మున్సిపల్ కార్పోరేషన్ బోడుప్పల్ సర్కిల్ మేడిపల్లి డివిజన్ మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి డా,, సర్వేపల్లి రాధాక్రిష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేసి, ప్రైమరీ, హైస్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరిని పూలబొకే అందించి శాలువాతో సన్మానించి ఉపాధ్యాయుల పట్ల తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని కొనియాడారు. అనంతరం పాఠశాలలోని విద్యా వాలంటరిలకు కార్పొరేటర్ సాలరీ లను ప్రధానోపాధ్యాయులు సత్య ప్రసాద్ సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, నాయకులు సత్యనారాయణ, మధు, క్రిష్ణయ్య, నర్సింహులు, శివరాజు, కళ్యాణ్, కృష్ణాస్వామి పాండు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి




జయభేరి, మేడిపల్లి :

ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి డివిజన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులందరినీ పూలబొకేలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులకు విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణను అందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న విద్యా వాలంటీర్లకు వారి వేతనాలను ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్ సమక్షంలో వాలంటీర్లకు మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి వేతనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, నాయకులు సత్యనారాయణ, మధు, కృష్ణయ్య, నర్సింహులు, శివరాజు, కళ్యాణ్, కృష్ణస్వామి, పాండు, ఉపాధ్యాయులు, విద్యా వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి

- మద్దుల శ్రీనివాస్ రెడ్డి



జయభేరి, మేడ్చల్:

ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించి, అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థులను పూర్తిగా మోసం చేసిందని బీఆర్ఎస్ రాష్ట్ర నేత మద్దుల శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. శనివారం గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలోని మైసమ్మగూడలో విద్యార్థులతో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థుల చదువులకు ప్రభుత్వం అండగా నిలవాలని డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలను ఉచిత హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పేరుతో సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు చింత పెంటయ్య, అమరం జైపాల్ రెడ్డి, భేరి బాలరాజు, అమరం హేమంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు అప్పమ్మాగారి జగన్ రెడ్డి, గణేష్, రాగ జ్యోతి, నాయకులు సంజీవ్ గౌడ్, జనార్ధన్ రెడ్డి, బట్టికడి దేవేందర్, దాయనంద్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి, డప్పు మహేష్, రామ్ యాదవ్, నర్సింగ్ యాదవ్, చెన్నపురం నాగరాజు, మహేష్, నాగరాజు పటేల్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## గులాబీమయమైన కొత్తకోట

- కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన

జయభేరి, దేవరకద్ర :



కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు ఇచ్చిన హామీలు గుర్తు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శన చేస్తూ... హామీలు అమలు చేయాలని శనివారం మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని కొత్తకోట పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు నినదించారు.విద్యార్థులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు ర్యాలీ పెద్ద ఎత్తున నిర్వహించారు.అనంతరం నిర్వహించిన ధర్నాలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి,ఆల ప్రీతి రెడ్డి,బీఆర్ఎస్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రసంగించారు. వారం రోజులపాటు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజల్లో ఎండగడు తున్నామన్నారు. నిరసన ర్యాలీ,ధర్నాలు విజయవంతం అవుతున్నా యన్నారు.

ప్రజలు కాంగ్రెస్ పై ఆగ్రహంగా ఉన్నారు అనడానికి ఇదే నిదర్శనం అని మాజీ ఎమ్మెల్యే అన్నారు. వంద రోజుల్లో 6 గ్యారెంటీలని తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. 1000 రోజులైనా హామీల అమలు లేదన్నారు. ప్రజల్ని మోసం చేసి వెయ్యి రోజుల సంబరాలు చేసుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. 6 గ్యారెంటీ లు, 420 హామీల గురించి ప్రజలు తిరగబడే రోజులు రాబోతు న్నా యన్నారు.

రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, స్కూటీలు, ఐదు లక్షల భరోసా కార్డు ఎప్పుడు ఇస్తారని ఆయన ప్రశ్నించారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలు ఎప్పుడు అమలు చేస్తారని రోడ్ల మీదకు వచ్చారు, విద్యార్థుల పక్షాన బీఆర్ఎస్ నిరసన కార్యక్రమాలు చేపట్టింది, హామీలు అమలు చేసే వరకు కాంగ్రెస్ ను నిద్ర పోనివ్వమన్నారు. ప్రజల పక్షాన ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని మాజీ ఎమ్మెల్యే ఆల హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భూభారతి ధర్నాలో పాల్గొన్న ఎంపీ డీకే అరుణమ్మ

జయభేల, దవరకద్ర :




హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద శనివారం తెలంగాణ బీజేపీ నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమంలో డీకే. అరుణమ్మ పాల్గొన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో బంగారు తెలంగాణ అని తెలంగాణ ప్రజలను మోసం చేసి.. ఒక కుటుంబం మాత్రమే బంగారు కుటుంబంగా మారిందని ఆమె ఆరోపించారు. కేసీఆర్, ఆయన కుటుంబం పై కోపంతో తెలంగాణలో కాంగ్రెస్ కి అధికారం ఇచ్చారు.హ, కానీ ఎలాంటి పనులు చేయకుండా, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా వెయ్యి రోజుల పాలన అని ఏదో ఉద్ధరించినట్లు సంబరాలు చేసుకుంటున్నారన్నారు. దీనికి కొంచెమైనా సిగ్గు అనిపించడం లేదా.. ? ఫీజు రీయింబర్స్మెంట్ చేయకుండా విద్యార్థుల కుటుంబాలను క్షోభకు గురిచేస్తుంది, పట్టదారుల భూములను దోపిడీ చేసే కుట్ర కాంగ్రెస్ చేసింది, నాడు ధరణి పేరుతో భూములు కుల్లగొడితే.. నేడు భూ భారతి తో కాంగ్రెస్ కొత్త పన్నాగంతో భూములు దోచుకుంటుందన్నారు. పిల్లల పెళ్లిళ్లకు, కష్టం వచ్చిందనో, అవసరానికో భూమి అమ్ముకోవాలంటే.. నేడు అమ్ముకునే పరిస్థితి లేదు. తోలు తినేటోడు పోయి.. తోలు, బొక్కలు తినేటోడు వచ్చిండు. 22A లో ఉన్న పట్టా భూములు వెంటనే తొలగించాలి. బీజేపీ భయంతో అసెంబ్లీ సమావేశాలు కేవలం రెండురోజులు మాత్రమే నిర్వహిస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రులు అవినీతిలో ఒకరితో ఒకరు పోటీ పడుతున్నారు. అవినీతి పరులను ఏరివేసి, తగిన బుద్ధి చెప్పే రోజులు రాబోతున్నా యన్నారు. కాంగ్రెస్ హామీలు కాగితాలకే పరిమితం తప్ప చేసింది ఏం లేదన్నారు. కాంగ్రెస్ కి గుణపాఠం చెప్పేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీకి ఒకసారి అవకాశం ఇవ్వాలని ఎదురు చూస్తున్నారు, కాంగ్రెస్ పార్టీ అవినీతి, దోపిడీలో.. బిఆర్ఎస్ ను మించిపోయింది, అసెంబ్లీ సమావేశాలలో 22A నిషేధిత జాబితాలో నుంచి పట్టా భూములు తొలగిస్తున్నామని ప్రకటన చేయండ అన్నారు. లేదంటే.. మిమ్మల్ని బయట తిరగనివ్వమని హెచ్చరించారు. మీరు చేయకపోతే బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిషేధిత జాబితాలోని పట్టా భూములు తొలగిస్తామని రైతులకు బీజేపీ హామీ ఇస్తుందన్నారు. 22A బాధితులు ఎవరు ధైర్యం కోల్పోవద్దు, మీకు బీజేపీ అండగా ఉంటుందన్నారు. ఈ మహా ధర్నా కార్యక్రమంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్ రెడ్డి, యువ నాయకురాలు డీకే స్నిగ్ధ రెడ్డి, గద్వాల జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ వెంకట్రాములు, రామచంద్రారెడ్డి, బంగ్లా లక్ష్మీ కాంతరావు, కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఉమేష్, నవీన్ గారు, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ ఎస్ భవన్ గేటు కూడా తొక్కనివ్వం

జయభేరి, నల్గొండ, సెప్టెంబర్ 5 :

మంత్రివర్గం నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేయడంతో తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఆమె బీఆర్ఎస్ లో చేరుతారని ఓవైపు, బీజేపీలో చేరుతారని మరోవైపు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సురేఖ కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరవచ్చనే ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కొండా సురేఖను బీఆర్ఎస్‌లోకి రానిచ్చే ప్రసక్తే లేదని, ఆమెను ఆఖరికి తెలంగాణ భవన్ గేటును కూడా తాకనివ్వబోమని తేల్చిచెప్పారు. పార్టీని వీడి అధికార కాంగ్రెస్‌లోకి వెళ్లిన నేతలను తిరిగి చేర్చుకోబోమని.. వారిలో ఒకరిద్దరికి తప్ప మిగతా ఎవరికీ గులాబీ తలుపులు తెరిచేది లేదని స్పష్టం చేశారు.ఇదే క్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై కూడా జగదీశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాజగోపాల్ రెడ్డి దరఖాస్తు చేసుకున్నా ఆయనను బీఆర్ఎస్‌లోకి తీసుకోమని చెప్పారు. ఒకవేళ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆయనకు మంత్రి పదవి కట్టబెడితే అది పూర్తిగా డబ్బులకు అమ్ముడుపోయినట్లేనని సంచలన ఆరోపణలు చేశారు. కొండా సురేఖ, ఆమె కుమార్తె సుస్మిత చేసిన తీవ్ర ఆరోపణలపై విచారణ జరపాలని డిమాండ్ చేసిన ఆయన... రాబోయే శాసనసభ సమావేశాల్లో కాంగ్రెస్ వైఫల్యాలను, ముఖ్యంగా 22ఏ భూముల స్కామ్‌ను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పక్కా వ్యూహాలతో సిద్ధంగా ఉందని వెల్లడించారు.



## దద్దరిల్లిన ర్యాలీ

- విద్యార్థులు, యువత సమస్యల పరిష్కారం కోసం భారీ ర్యాలీ
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

జయభేరి, కాప్రా :

విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు విద్యార్థులు, నిరుద్యోగ యువత ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలి, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి, యూత్ డిక్లరేషన్‌ను అమలు చేయాలి అనే ప్రధాన డిమాండ్లతో ఈ ర్యాలీ చేపట్టారు. ECIL X రోడ్ (రౌండ్ బిల్డింగ్) వద్ద ప్రారంభమైన ఈ భారీ ర్యాలీ రాధిక X రోడ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, యువతకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ముడిపడి ఉన్న సమస్యలను ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించి వెంటనే పరిష్కరించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించడంతో పాటు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు భవిష్యత్తుపై భరోసా కల్పించేందుకు జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి, యూత్ డిక్లరేషన్‌ను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా రీయింబర్స్‌మెంట్ బకాయిలను త్వరితగతిన విడుదల చేయాలని అన్నారు. ఈ ర్యాలీలో ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన మాజీ కార్పొరేటర్లు ,విద్యార్థులు, నిరుద్యోగ యువత, యువజన నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు యువ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల హక్కుల కోసం - యువత భవిష్యత్తు కోసం - హామీల అమలు కోసం ఐక్యంగా పోరాడుదాం అంటూ నినాదాలతో ర్యాలీ ఉత్సాహంగా సాగింది.





# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను టార్గెట్ చేస్తే ఖబర్దార్

- బీఆర్ఎస్ నాయకులు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక
- ఆలేరు అభివృద్ధిపై చర్చకు మాజీ ఎమ్మెల్యే గొంగిడి
- సునీతా మహేందర్ రెడ్డి సిద్ధమా అంటూ సవాల్



**జయభేరి, యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 5 :**

బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఆలేరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు.వెయ్యి రోజుల ప్రజాపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సాధించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలతో తాము చర్చకు వస్తామని.. అయితే మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి దంపతులు మాత్రమే చర్చల్లో పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ నేతలు చీర శ్రీశైలం,మంగ సత్యనారాయణ, ఇంజ నరేష్ తదితరులు శనివారం బీఆర్ఎస్ శ్రేణులకు సవాల్ విసిరారు. యాదగిరిగుట్ట సబ్ స్టేషన్ వద్ద రైతుల ధర్నా పేరుతో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను టార్గెట్ చేస్తూ అశ్లీల పదాలతో దూషించారని వారు మండిపడ్డారు. ధర్నాలో కర్రె వెంకటయ్య, ఇమ్మడి రాంరెడ్డి ప్రభృతులు చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. పరిధి దాటి నోరు జారుతూ మాట్లాడితే ప్రజలే వారిని బజార్లోకి గుంచి బుద్ధిచెప్తారని అన్నారు. ఖబర్దార్ అంటూ వారు హెచ్చరించారు.

**ఇమ్మడి రాంరెడ్డిపై చీర శ్రీశైలం విమర్శలు**

పిఎసిఎస్ లో 1200 మంది సభ్యత్వాలు రద్దుచేసి.. తిరిగి చెల్లింపులు లేని 85 లక్షల వ్యక్తిగత రుణాలు పంచి పెట్టి పిఎసిఎస్ ను ఆర్థికంగా నిర్వీర్యం చేసిన ఘనత ఇమ్మడి రాంరెడ్డికే దక్కుతుందని చీర శ్రీశైలం అన్నారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను పల్లెత్తు మాట అంటే తస్మాత్ జాగ్రత్త అని ఆయన హెచ్చరించారు.

**బీర్ల ఐలయ్యకు బ్రహ్మరథం ఇంజ నరేష్ ఆలేరు నియోజకవర్గం**

ప్రజలు 50 వేల ఓట్ల మెజారిటీతో బీర్ల ఐలయ్యను ఆలేరు ఎమ్మెల్యేగా గెలిపించారని.. ఏ గ్రామంలో చూసినా కాంగ్రెస్ ప్రజా పాలన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు బిఆర్ఎస్ పాలనకు సమాధానం ఇస్తాయని డిసిసి కార్యదర్శి ఇంజ నరేష్ స్పష్టం చేశారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ను దూషిస్తే తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు.

**ఆలేరు అభివృద్ధిలో బీర్ల అయిలయ్య నెంబర్ వన్ : మంగ సత్యనారాయణ**

ఎదుటివారిని విమర్శించే ముందు తమకు తాము ఆత్మ విమర్శ చేసుకోవాలని బిఆర్ఎస్ నాయకులకు మంగ సత్యనారాయణ సూచించారు.
నోటికొచ్చినట్లు అవాకులు చవాకులు పేలితే కాంగ్రెస్ శ్రేణులు బడితే పూజ చేస్తారని ఆయన హెచ్చరించారు.
అభివృద్ధిలో సంక్షేమంలో బీర్ల ఐలయ్య నెంబర్ వన్ అని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు ఎరుకల హేమేందర్, గుండ్లపల్లి భరత్ గౌడ్, నువ్వుల రమేష్, బొజ్జ శ్రీనివాస్, కౌకుంట్ల బాల్ రెడ్డి, బందారపు బిక్షపతి, కైరంకొండ వినోద్ కుమార్, మోత్కుపల్లి ప్రవీణ్, కాల్నే నర్సింహులు, కొల కృష్ణా తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయురాలు అరుణకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలి పురస్కారం

**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 5 :**

తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న జె.అరుణ పాఠశాలలో గణనీయంగా విద్యార్థుల సంఖ్యను పెంచారు. పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 05 తేదీన జె. అరుణ ను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునీగా గుర్తించి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర రావు,జిల్లా విద్యాధికారి బిక్షపతి ల చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని తో పాటు మెమెంటో ను అందజేసి ఘనంగా సన్మానించారు. అరుణకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునీగా అవార్డు అందుకున్నందుకు గాను మండల ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 5 :**

తుర్కపల్లి మండలం కేంద్రంలోని పడాల ముత్యాల మెమోరియల్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో నిర్వహించే సాంస్కృతిక, దైనందిన కార్యక్రమాల్లో భాగంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల కోసం వివిధ రకాల ఆటలు, వినోద కార్యక్రమాలను నిర్వహించి అలరించారు. చిన్ననాటి ఆటలను గుర్తుచేస్తూ విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమాలు ఉపాధ్యాయుల్లో ఆనందాన్ని నింపాయి. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తుర్కపల్లిలో అమరవీరుల స్థూపానికి స్థలం కేటాయించాలి

- వెంకటేష్ గౌడ్



**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 5 :**

తుర్కపల్లి మండల కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్థూపం నిర్మాణం కు స్థలం కేటాయించాలని ఉద్యమకారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రవికుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారిని గౌరవించి స్మరించుకునేందుకు తుర్కపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో అమరుల స్మారక స్థూపం నిర్మాణంకు స్థలం కేటాయించాలని అమరుల త్యాగాలను గౌరవించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం మండలాధ్యక్షుడు కోట సురేష్ మండల ప్రధాన కార్యదర్శి భూక్య రమేష్ నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చందర్ నాయక్ తెలంగాణ ఉద్యమకారుల గిరిజన సర్పంచ్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్ సింగిల్ విండో డైరెక్టర్ మోత్కుపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పెన్షనర్స్ సేవాసాధనంలో ఉపాధ్యాయ దినోత్సవం




**జయభేరి, దేవరకొండ :**

శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ మాజీ రాష్ట్రపతి పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం దేవరకొండ యందు వారి చిత్రపటానికి పూల మాల అలంకరించి నివాళులు అర్పించినారు. అనంతరం అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు నరసింహ రెడ్డి మరియు కొండభిమనపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రభావతిలను పూలమాలతో, శాలువ కప్పి మొమంటో అందజేసి వారి సేవలను కొనియాడినారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ మమ్ములను సన్మానిం చినందులకు ధాన్యవాదములు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి, కోశాధికారి పంగునూరు లింగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కంచర్ల నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఇజాక్, పడమటి శాంతకుమారి, సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, తాడిశెట్టి సుదర్శన్, నందులాల్, మోటమర్రి పురుషోత్తం, రాములు చెన్నయ్య, కార్యవర్గం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాల దేవరకొండలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. హరిప్రియ విద్యార్థినిలకు ఉపాధ్యాయుల దినోత్సవం ప్రాధాన్యత మరియు గురుకులంలో పనిచేసే ఉపాధ్యాయులు వారికి ఉండే అదనపు బాధ్యతల గురించి విద్యార్థినిలకు తెలియజేయటం, అలాగే ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు వివిధ రకాల గేమ్స్ కండక్ట్ చేయటం అలాగే విద్యార్థినిలు పాటలు, ఉపన్యాసాలతో వేడుకుని విజయవంతంగా నిర్వహించామని అకడమిక్ కమిటీ సభ్యులు కె. మంజుల, డి. సంగీత, ఎన్. శ్వేత అధ్యాపకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం మరియు విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా నీట్ ర్యాంక్ 3759

- తెలంగాణ స్టేట్ ర్యాంక్ 117 సాధించిన మహతి నీ అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**జయభేరి, ఉప్పల్ :**

బీరప్ప గడ్డ డివిజన్ లోనీ కళ్యాణపురి కాలనీలో నివసించే మహతి షిరాల్కర్ తల్లిదండ్రులు అమిత్, లలిత కుమార్తె ఆల్ ఇండియా నీట్ ర్యాంక్ - 3759.. స్టేట్ నీట్ ర్యాంకు 117 సాధించడం జరిగింది వారి నీటి పర్సంటేజ్ 99.08 కావడం నిజంగా కూడా చాలా అదృష్టం అని, మహతిని ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి కళ్యాణపురిలోని వారి నివాసంలో వారికి నీట్ లో అంత మంచి ర్యాంకు రావడం నిజంగా కూడా చాలా అదృష్టమని వారి చేసిన కష్టానికి ఫలితం అని వారికి అభినందిస్తూ వారికి శాలువాతో సత్కరించి వారి తల్లిదండ్రులను సూపర్ స్టార్ నీ కన్నారని వారిని అభినందించారు. అనంతరం మహతి విద్యకు సంబంధించిన ఫీజు అంతా కూడా వారు భరిస్తానని వారికి అభయమిస్తూ వారికి మరొక్కసారి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కళ్యాణపురి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు టిఆర్ వికాస్ జిఎస్ గణేష్ కుమార్, జెఎస్ ప్రదీప్, సిఎస్ మాధవి రెడ్డి, ఏ ఎస్ ఎన్ మూర్తి, శ్వేత , స్వప్న మొదలగు వారు పాల్గొన్నారు.

## మహిళను బెదిరించి అత్యాచారం..

**జయభేరి, గుంటూరు:**

మహిళను కత్తితో బెదిరించి అత్యాచారానికి పాల్పడి, అనంతరం వీడియోలతో బ్లాక్‌మెయిల్ చేస్తున్న నిందితుడిని నల్లపాడు పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. బాధిత మహిళ ఫిర్యాదుపై వెంటనే స్పందించిన పోలీసులు విచారణ చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. తాడికొండ మండలం తాతిరెడ్డిపాలెంకు చెందిన గణేష్, గుంటూరు కన్నావారితోటకు చెందిన ఓ మహిళను గత నెల 14న కత్తితో బెదిరించాడు. అనంతరం ఆమెను బలవంతంగా కారులో ఎక్కించుకుని లాం సమీపానికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. అక్కడితో ఆగకుండా మహిళకు సంబంధించిన వీడియోలు కూడా తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. తాను పిలిచినప్పుడల్లా రావాలని, లేదంటే వీడియోలను బయటపెడతానంటూ బాధితురాలిని బెదిరిస్తూ వేధింపులకు పాల్పడ్డాడు. ఈ వేధింపులను తట్టుకోలేక బాధిత మహిళ నల్లపాడు పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఫిర్యాదును పోలీసులు తీవ్రంగా పరిగణించి వెంటనే కేసు నమోదు చేశారు. ఆధారాలు సేకరించి, దర్యాప్తును వేగవంతం చేసిన నల్లపాడు పోలీసులు నిందితుడు గణేష్‌ను గుర్తించి అరెస్ట్ చేశారు. మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని, బాధితులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని నల్లపాడు పోలీసులు సూచించారు.

# పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ఆదేశం

- అధికారులకు పలు కీలక సూచనలు
- షాద్ నగర్ చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులతో సమీక్ష

**జయభేరి, షాద్ నగర్ :**



షాద్‌నగర్,చటాన్‌పల్లి వద్ద నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబీ) నిర్మాణ పనులపై షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ శనివారం సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. షాద్‌నగర్‌లోని స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఆర్‌ఓబీ నిర్మాణానికి సంబంధించిన ప్రస్తుత పరిస్థితులు, పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలపై అధికారులతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. వివరంగా చర్చించారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే చటాన్‌పల్లి పరిసర ప్రాంత ప్రజలకు, వాహనదారులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. బ్రిడ్జి ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు ప్రజల రాకపోకలకు మరింత సౌకర్యవంతమైన మార్గం ఏర్పడుతుందని, అందువల్ల నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన అధికారులకు సూచించారు.సమీక్ష సందర్భంగా వివిధ శాఖల పరిధిలో చేపట్టాల్సిన పనులు, అవసరమైన అనుమతులు, రహదారి సంబంధిత అంశాలు, విద్యుత్ లైన్ల మార్పిడి, మిషన్ భగీరథ పైపులైన్లకు సంబంధించిన సమస్యలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని, నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆర్‌ఓబీ నిర్మాణానికి సంబంధించి వివిధ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని ఎమ్మెల్యే శంకర్ అన్నారు.ఈ సమావేశంలో స్థానిక ఆర్డిఓ ఎన్.ఆర్. సరిత, ఎమ్మార్వో నాగయ్య, మున్సిపల్ కమిషనర్ సునీత,ట్రాఫిక్ సీఐ శంకరయ్య, మిషన్ భగీరథ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అప్రమత్తతతో పాటు వ్యక్తిగత భద్రత కూడా ముఖ్యమే

- తొర్రూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్



**జయభేరి, తొర్రూర్, సెప్టెంబర్ 5 :**

పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆకస్మికంగా సందర్శించి పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించారు. స్టేషన్ పరిసరాలు, లాకప్, రైటర్స్ రూమ్ తదితర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, రికార్డుల నిర్వహణ మరియు సిబ్బంది విధులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐతో స్టేషన్ పరిధిలోని పోలీసింగ్ అంశాలపై ఎస్పీ సమీక్షించారు. సిసిటిఎన్ఎస్ ఆన్‌లైన్ ప్రక్రియలు, డిజిటల్ ఓవర్ వినియోగం, సీసీ కెమెరాల పర్యవేక్షణ, రాత్రి వేళల్లో పెట్రోలింగ్, గ్రామాల సందర్శనలు తదితర అంశాలపై చర్చించారు. స్టేషన్ పరిధిలోని సస్పెక్ట్ రౌడీషీట్ నిర్వహణ, వాటిలో ఉన్న వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచడం, అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టడం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గంజాయి అక్రమ రవాణా, వినియోగంపై ప్రత్యేక దృష్టిసారించి నిరంతర తనిఖీలు, నిఘా మరియు చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. అలాగే గుడుంబా తయారీ, విక్రయాలపై కఠినంగా వ్యవహరించాలని, అక్రమ మద్యం నియంత్రణకు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి రాత్రి వేళల్లో పెట్రోలింగ్, వాహన తనిఖీలను మరింత పటిష్టం చేయాలని ఆదేశించారు. వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహాల ఏర్పాటు, అనుమతులు, భద్రతా చర్యలు, నిర్వాహకులతో సమన్వయం తదితర అంశాలపై కూడా వివరాలు తెలుసుకున్నారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. స్టేషన్‌లోని పోలీస్ సిబ్బంది సంఖ్య, వారి విధులు, బాధ్యతలు తదితర వివరాలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. స్థానిక బందోబస్తు విధుల్లో పాల్గొనే ప్రతి పోలీస్ సిబ్బంది తప్పనిసరిగా అవసరమైన రక్షణ పరికరాలు, విధి నిర్వహణకు సంబంధించిన సరైన లాఠీ, రక్షణ వస్తువులు వెంట తీసుకెళ్లాలని సూచించారు. ప్రజల భద్రత ఎంత ముఖ్యమో, విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది భద్రత కూడా అంతే ముఖ్యమని ఎస్పీ స్పష్టం చేశారు. విధి నిర్వహణలో అప్రమత్తతతో పాటు వ్యక్తిగత భద్రతా ప్రమాణాలను కూడా తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, విధుల పట్ల పూర్తి బాధ్యత, అంకితభావంతో పనిచేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా తొర్రుర్ డిఎస్పీ కృష్ణ కిషోర్, తొర్రుర్ సీఐ గణేష్, సిబ్బంది ఉన్నారు.





# చలో హైదరాబాద్ ఉద్యమ పోస్టర్ ను ఆవిష్కరణ

- మందడి ఉపేందర్ రెడ్డి

జయభేరి, యాదగిరిగుట్ట :




ఈ నెల 10న హైదరాబాద్ లో నిర్వహించనున్న "చలో హైదరాబాద్ఉద్యోగుల హక్కుల సాధన సభను విజయవంతం చేయాలని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మందడి ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం యాదగిరిగుట్టలో వందలాది మంది సభ్యులతో కలిసి ప్రచారం పోస్టర్ ను ఉమ్మడిగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మందడి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం సంఘాలకు అతీతంగా ఉద్యోగులందరూ ఐక్యంగా పోరాడాల్సిన సమయం వచ్చిందని అన్నారు. డిమాండ్లు: పెండింగ్ డిఏలు, రెండు పిఆర్సి,సిపిఎస్ రద్దు,ఓపిఎస్ పునరుద్ధరణ, నగదు రహిత వైద్యం, పెండింగ్ బిల్లుల చెల్లింపు, జీవో 317 బాధితులకు న్యాయం వంటి తదితర ఉద్యోగుల ప్రధాన సమస్యల పరిష్కారం కోసం టీజిఈజెఏసి నిరంతరం పోరాడుతోందని ఆయన అన్నారు. "మనం అడిగేవి కానుకలు కావు మనకు రావాల్సిన న్యాయమైన హక్కులు, సంఘాలు వేరైనా మన సమస్యలు ఒక్కటే, మన హక్కుల సాధనకు ఉద్యోగుల ఐక్యతే మన బలం అని మందడి ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 10న జరిగే "చలో హైదరాబాద్ ఉద్యోగుల హక్కుల సాధన సభకు యాదగిరిగుట్ట మండలంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు,గెజిటెడ్ అధికారులు,కార్మికులు, పెన్షనర్లు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉద్యోగుల ఐక్యతను చాటాలని మందడి ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్ శ్రీకాంత్, కె శ్రీకాంత్,పెండెం శ్రీనివాస్, రామ్మోహన్ రావు, గడ్డమీది పాండు,కోల ఆంజనేయులు,మల్లేశం, గుంటి యాదగిరి,పులుగం చక్రపాణి,షరాఫ్ బాల్ కిషన్, కైరంకొండ అనిల్, ఆకునూరి నర్సింహా, గణగాని శశికాంత్ గౌడ్, పోలా గురునాథ్, నల్లవెల్లి సునీల్ కుమార్, కేంసారం ఆనంద్,బిళ్ళ నాగసైదులు తోపాటు జెఏసి నాయకులు,వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# వర్షాలు సమృద్ధిగా కురవాలి.. రైతులు సుభిక్షంగా ఉండాలి

- శ్రీ శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామికి ఘనంగా వరుణాభిషేకం

జయభేరి, చింతపల్లి :

సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు పుష్కలంగా పండాలని ఆకాంక్షిస్తూ తీదేడు గ్రామ శ్రీ శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో వరుణాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో జీవించాలని,ప్రకృతి అనుకూలంగా ఉండి సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గ్రామ ప్రజల సంక్షేమం, రైతుల అభివృద్ధి, గ్రామ సుభిక్షం కోసం స్వామివారిని ప్రార్థించామని తెలిపారు. ప్రజలందరూ ఐకమత్యంతో ఉండి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సురభి ప్రభాకర్ శర్మ,ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్లు ఉలుపాల శేఖర్ రెడ్డి, సోనగంటి గోవర్ధనాచారి, పి.ఏ.సి.యస్ డైరెక్టర్ తిరుమణి పాపయ్య, గ్రామ పాలక వర్గం సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, రెడ్డి పద్మ పరమేష్,మర్ల యాదగిరి, శివర్ల పర్వతాలు యాదవ్,గ్రామ పెద్దలు మర్రు రామారావు, ఉలుపాల పురుషోత్తం రెడ్డి, సిమర్ల శ్రీను యాదవ్, మర్రు శ్రీనివాస రావు,మర్రు సురెందర్ రావు, కాయితి బచ్చిరెడ్డి, జూలురి శ్రీధర్ , దాసరి తిరుపతయ్య, వీరమల్ల వెంకటయ్య, శివర్ల రాములు, మర్రు జనార్ధన్ రావు, సిమర్ల నర్సింహా, మెరిక శంకరయ్య, మెరిక శంకర్, నేలపట్ల అనిల్, కాయితి బుచ్చిరెడ్డి, బొడ్డు లక్ష్మయ్య, బొడ్డు శ్రీశైలం, బొడ్డు సంతోష్, రాశిక మల్లయ్య, రాశిక యాదయ్య, రాశిక సైదులు, మునగాల అశోక్, పంగ సత్తయ్య, మెండె మల్లయ్య, రాశిక వెంకటయ్య, మునగాల లక్ష్మణ్, శివర్ల ప్రవీణ్, బొడ్డు కిరణ్, భక్తులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలేపల్లిలో ఉచిత వైద్య శిబిరం

- మహిళల ఉచిత రొమ్ము క్యాన్సర్లు పరీక్ష కేంద్రము



జయభేరి, చందంపేట :

చందంపేట మండలం పోలేపల్లి లో పయనీర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను BRS రాష్ట్ర నాయకులు వడ్త్యా రమేష్ నాయక్ ప్రారంభించారు. చెస్ట్, క్యాన్సర్, కంటి, న్యూరాలజీ, కీళ్ల నొప్పులకు ఉచిత పరీక్షలు, మందులు పంపిణీ చేశారు. స్థానిక తండా వాసులు హర్షం వ్యక్తం చేస్తూ BRS పార్టీ రాష్ట్ర నాయకులు వడ్త్యా రమేష్ కు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో చందంపేట మండల PACS చైర్మన్ జ్వాల నరసింహ రెడ్డి BRS పార్టీ రాష్ట్ర నాయకులు వడ్త్య రమేష్ చందంపేట మండలం మాజీ ఎంపీపీ లోకసాని తిరుపతయ్య డిండి మండలం మాజీ జడ్పీటీసీ సభ్యులు రాఘవ చారి మాజీ ZPTC సలహా దారులు మోహన్ కృష్ణ చందంపేట మండలం మాజీ ఎంపీపీ నున్సవాత్ పార్వతీ చందు నాయక్ పోలేపల్లి సర్పంచ్ శ్రీను పార్వతీ దేవి హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యకులు హరీష్ వంగల హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యకులు RK పోలేపల్లి మాజీ సర్పంచ్ మహేష్, నోముల మహేష్, అజ్మాపురం మాజీ సర్పంచ్ రామకృష్ణ, జవహర్ లాల్, ఘనపురం శంకర్, నరసింహ, విజయ్, బాలాజీ, అరుణ్, వెంకటేష్, కోటేష్ హరిబాబు, జగన్, శరత్, శ్రీను, వెంకులు, తిరుపతి రెడ్డి, దినేష్, ఉప సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 1000 రోజుల వైఫల్యాలపై నిరసన కార్యక్రమం



జయభేరి, నల్లగొండ జిల్లా :

దేవరకొండ లో కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల వైఫల్యాలపై నేడు నాలుగో రోజు ఫీజు రీయంబర్స్మెంట్ , విద్యార్థినిలకు స్కూటీలు, 2 లక్షల ఉద్యోగాలపై గళంవెత్తిన విద్యార్థులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్,రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, నాయకులు విద్యార్థులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో కదం తొక్కిన బీఆర్ఎస్

జయభేరి, ఖమ్మం :

అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, తమకు ఓటేసిన నిరుద్యోగ యువతను కాంగ్రెస్ ప్రభుత్వం వంచించిందని, 'యూత్ డిక్లరేషన్' పేరిట యువతకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కదానినీ పూర్తి స్థాయిలో నెరవేర్చకుండా మోసం చేసిందని మండిపడుతూ.. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో నిరుద్యోగులతో కలిసి బీఆర్ఎస్ భారీ ర్యాలీ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నామా నాగేశ్వర రావు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

జయభేరి, యాదగిరిగుట్ట :




విద్య, వైద్యం,ఉపాధి హక్కుల సాధనకు యువత సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు గోద శ్రీరాములు పిలుపునిచ్చారు. ఈనెల 8,9,10 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే ఏఐవైఎఫ్ 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బైక్ ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. యువత ఎదుర్కొంటున్న విద్య,వైద్యం,ఉపాధి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేద,మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని,విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించి, పేద ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించాలని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, లేదంటే నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలన్నారు. ఈనెల 08న యాదగిరిగుట్టలో జరిగే ఏఐవైఎఫ్ బహిరంగ సభకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మహేందర్,బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు కళ్లెం కృష్ణ,మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బండి జంగమ్మ,సీపీఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్,పట్టణ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్, సిపిఐ నేతలు పేరబోయిన పెంటయ్య,బంగారు, గోపగాని రాజు,గుండు వెంకటేష్,ప్రణయ్,కంబాల వెంకటేష్,అనంతుల నరసింహ,పాకలపాటి రాజు,సంగీ అరవింద్, కంబాల రాజు,వెంకటేష్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# పది టాపర్ల దూకుడు.. ప్రోత్సాహం

- టెన్త్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులకు ఘన సత్కారం
- రూ.1,000 నగదు ప్రోత్సాహంతో పాటు ప్రశంసాపత్రాలు అందజేత

జయభేరి, దంతాలపల్లి :




గురువు నేర్పిన విద్యకు విద్యార్థి ప్రతిభ తోడైతే విజయానికి తిరుగుండదని నిరూపించారు దంతాలపల్లి ఎం జె పి బి సిగురుకుల పాఠశాల విద్యార్థులు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో గత ఏడాది పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు.ప్రథమ స్థానంలో నిలిచిన ఎం శివతేజ, ద్వితీయ స్థానంలో నిలిచిన ఏ చరణ్చారిల ప్రతిభను అభినందిస్తూ వారి తల్లిదండ్రులను సైతం ఘనంగా సన్మానించారు. విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాలనే లక్ష్యంతో అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కానిస్టేబుల్ కొమ్ము లోకేష్ తరపున ఒక్కో విద్యార్థికి ప్రశంసాపత్రంతో పాటు రూ.1,000 నగదు ప్రోత్సాహకాన్ని అందించారు.

ఏఎస్సై షేక్ దొరసాని చేతుల మీదుగా ఈ ప్రోత్సాహకాలను అందజేశారు.ఈ సందర్భంగా ఏఎస్సై షేక్ దొరసాని మాట్లాడుతూ "విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. మనం ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా అక్షరాలు నేర్పిన గురువులను మాత్రం ఎప్పటికీ మర్చిపోవద్దు" అని సూచించారు.విద్యార్థుల విజయానికి వెనుక నిలిచిన తల్లిదండ్రులను సన్మానించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థి విజయం ఒక్కరిది కాదు.. తల్లిదండ్రులు, గురువుల సమిష్టి కృషికి ప్రతిఫలం అన్న సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు మరింత మంది విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని పలువురు పేర్కొన్నారు.కార్యక్రమంలో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, ఏఎస్సై షేక్ దొరసాని, కానిస్టేబుల్ శ్యామ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న కొమ్మవరపు కృష్ణయ్య

జయభేరి, తొర్రూర్, సెప్టెంబర్ 05 :




దంతాలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్ల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య కు విద్యార్థులను ఉత్తములుగా తీర్చి దిద్దడంలోను , ఉత్తమ ఫలితాలు సాధించినదులకుగాను పాఠశాలను భౌతికంగా ప్రవేట్ పాఠశాలకు ధీటుగా వనరులు సమాకూర్చినాన్దుకుగాను, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఈ రోజు కోడంగల్ లో గౌరవ ముఖ్య మంత్రి పాల్గొన్న సభలో.స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్, రాష్ట్ర ప్రభుత్వం ప్రిన్సిపాల్ సెక్రెటరీ యోగితా రాణా , ఎం. ఎల్. సి.పింగిలి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ అతి పేద కుటుంబానికి చెందిన నేను ఎన్నో కష్టాలకు ఎదురీదుతూ కష్ట పడి చదివి నేను ఈ స్థాయికి వచ్చానని, నేను ఆ స్థాయి నుండి వచ్చాను కాబట్టే వాళ్ళ ఉన్నతికి శాయశక్తుల కృషిచేస్తున్నానని , మా పాఠశాల ఉపాధ్యాయుల సహకారం తో వరుసగా మూడు సార్లు పదవ తరగతి పరీక్షలలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించామని, మా ఊరు నూకల హ్యాసేనారెడ్డి కూతురు మేరెడ్డి రజిత రెడ్డి, కెసేవరెడ్డి దంపతుల CSR నిధులతో ,సర్పంచ్ కొమ్మినేని మంజుల, రవీందర్, మాజీ , మాజీ ప్రజా ప్రతినిధులు , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, సభ్యులు,వార్డు సభ్యులు, యువజన సంఘాలు ,విద్యావంతులు, ప్రజలు,విద్యార్థుల తల్లిదండ్రులు, తోటి ఉపాధ్యాయులు తదితరుల... సహకారంతో నేను ఈ స్థాయిలో పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని అన్నారు . ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, స్వప్న,రమేష్ సునీత ప్రేమ్ కుమార్, రామయ్య, సాయి కుమార్ రోషిణి, యాకస్వామి, మాధవి, రుచిత, విద్యార్థులు తదితరులు కృష్ణయ్యను అభినందించారు.



# ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా స్వీకరించాలి

- ఉప్పల్ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి
- స్థానిక నాయకుడు పల్లె రాజ్ కుమార్

జయభేరి, ఉప్పల్ :

బీరప్ప గడ్డ డివిజన్ పరిధిలోని సీతారామ కాలనీలో శ్రీ సీతారాముల ఆలయాన్ని ఉప్పల్ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి శనివారం దర్శించుకున్నారు. స్థానిక నాయకుడు పల్లె రాజ్ కుమార్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానికులు, కాలనీవాసులు ఘనస్వాగతం పలికారు. ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వామికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతో పాటు ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. కాలనీల్లో పచ్చదనాన్ని పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందర, ఖాళీ స్థలాలలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు పాటు కాలనీ ముఖ్య నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.



# ఫ్రీ లెఫ్ట్ ల ఏర్పాటుకు ఎమ్మెల్యే బండారి చొరవ



జయభేరి, ఉప్పల్ :

ఉప్పల్ నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించి వాహనదారులకు సులభతరమైన రాకపోకలు కల్పించేందుకు ఫ్రీ లెఫ్ట్ ల ఏర్పాటు కోసం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ సందర్భంగా MMC కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు కలిసి, నియోజకవర్గంలోని పలు ప్రధాన ప్రాంతాల్లో ఫ్రీ లెఫ్ట్ ల ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రత్యేకంగా: కాప్రా, ఎల్లారెడ్డిగూడ, కుషాయిగూడ, రాధిక చౌరస్తా, హబ్సిగూడ X రోడ్, నాచారం ప్రాంతాల్లో ఫ్రీ లెఫ్ట్ ల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ గారిని కోరారు. ఫ్రీ లెఫ్ట్ ల ఏర్పాటు ద్వారా ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించి, వాహనదారుల ప్రయాణాన్ని మరింత సులభతరం చేయవచ్చని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు తెలిపారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి జెన్ శేఖర్ BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అప్పుడప్పుడు ఓ సిగరెట్ తాగితే ఏమవుతుందిలే అనుకుంటున్నారా..?

సిగరెట్ అంటే ఏళ్ల తరబడి తాగితేనే ప్రమాదం వస్తుందని చాలామంది భావిస్తుంటారు. ఇప్పుడే మొదలుపెట్టాను.. ఇంకా పెద్దగా ఏమీ కాలేదు, రోజుకు ఒకటో రెండో మాత్రమే.. దాంతో ఏమవుతుందిలే.. అంటూ తమను తాము సమర్థించుకునే వారూ ఉంటారు. మరికొందరు పార్టీల్లో లేదా స్నేహితులతో కలిసినప్పుడు మాత్రమే సిగరెట్ తాగుతామని, తమకు ఎలాంటి ఇబ్బంది ఉండదని అనుకుంటారు. కానీ సిగరెట్ పొగ శరీరంలోకి వెళ్లిన తర్వాత ఎలాంటి మార్పులు మొదలవుతాయి.. హాని కనిపించడానికి నిజంగానే సంవత్సరాలు పడుతుందా.. ఈ విషయంపై జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కీలక విషయాలను వెల్లడించారు.

డాక్టర్ తెలిపిన వివరాల ప్రకారం..సిగరెట్ వల్ల కలిగే నష్టం బయటకు కనిపించే లక్షణాలు వచ్చినప్పుడే మొదలవుతుందని అనుకోవడం పొరపాటే. పొగను పీల్చిన వెంటనే శరీరం దానికి స్పందించడం ప్రారంభిస్తుంది. ముఖ్యంగా గుండె, రక్తనాళాలు, ఊపిరితిత్తులపై దాని ప్రభావం మొదలవుతుందని తెలిపారు. ప్రారంభంలో ఈ మార్పులు చాలా స్వల్పంగా ఉండొచ్చని, అందువల్ల వ్యక్తికి తాను ఆరోగ్యంగానే ఉన్నట్లు అనిపించవచ్చని చెప్పారు. ఇదే కారణంగా ఎలాంటి సమస్య లేదనే భావనతో చాలామంది ధూమపానాన్ని కొనసాగిస్తుంటారని వివరించారు. కానీ కాలం గడిచేకొద్దీ ఈ ప్రభావం క్రమంగా పెరిగి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చని హెచ్చరించారు. కొద్దిపాటి ధూమపానం చేసినా శరీరంలో కొన్ని తక్షణ మార్పులు చోటుచేసుకోవచ్చని తెలిపారు. సిగరెట్‌లోని నికోటిన్ కారణంగా గుండె కొట్టుకునే వేగం, రక్తపోటు పెరగవచ్చని చెప్పారు. అదే సమయంలో పొగ ఊపిరితిత్తుల్లోకి చేరడం వల్ల అక్కడ చికాకు, వాపు వంటి మార్పులు కూడా మొదలయ్యే అవకాశం ఉందన్నారు. నిరంతరంగా ధూమపానం చేయడం వల్ల ఈ ప్రభావాలు పదేపదే చోటుచేసుకుని క్రమంగా ఊపిరితిత్తులు, గుండె, రక్తనాళాలపై భారాన్ని పెంచుతాయని వివరించారు. అందుకే దగ్గు, ఆయాసం, ఛాతీలో అసౌకర్యం వంటి లక్షణాలు కనిపించకపోయినా.. ధూమపానం వల్ల శరీరానికి ఎలాంటి ప్రభావం లేదని భావించకూడదని చెబుతున్నారు.

రోజుకు ఒక్క సిగరెట్ మాత్రమే.. అప్పుడప్పుడు మాత్రమే తాగుతాను అనే వారు కూడా పూర్తిగా సురక్షితమైనది కాదని డాక్టర్ స్పష్టం చేశారు. ధూమపానానికి హాని లేని మోతాదు అంటూ ఏదీ లేదని తెలిపారు.సిగరెట్ల సంఖ్య పెరిగే కొద్దీ ప్రమాదం పెరుగుతుందనేది నిజమే అయినప్పటికీ.. తక్కువగా తాగడం వల్ల ప్రమాదం పూర్తిగా తొలగిపోదన్నారు. నిరంతర దగ్గు, మెట్లు ఎక్కేటప్పుడు సాధారణం కంటే ఎక్కువగా ఆయాసం రావడం, త్వరగా అలసిపోవడం, తరచుగా ఛాతీ ఇన్ఫెక్షన్లు రావడం, గొంతులో చికాకు వంటి మార్పులను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ముఖ్యంగా ఛాతీ నొప్పి లేదా విశ్రాంతి సమయంలోనే శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. అయితే ధూమపానం చేసే వారికి ఒక మంచి విషయం కూడా ఉందని తెలిపారు. సిగరెట్ మానేసిన తర్వాత శరీరం కోలుకునే ప్రక్రియను ప్రారంభిస్తుందని చెప్పారు. కాలక్రమేణా గుండె, రక్తనాళాలు, ఊపిరితిత్తులపై ధూమపానం వల్ల ఏర్పడే ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంటుందని వివరించారు. ఎంత త్వరగా మానేస్తే అంత ఎక్కువ ప్రయోజనం ఉంటుందని, అయితే చిన్న వయసులో మానలేకపోయినా ఏ వయసులో మానేసినా ఆరోగ్యానికి మేలు జరుగుతుందని స్పష్టం చేశారు. కాబట్టి ఇప్పుడైతే ఏమీ కాలేదు అనే ఆలోచనతో ధూమపానాన్ని కొనసాగించడం కంటే.. వీలైనంత త్వరగా ఆ అలవాటుకు దూరంగా ఉండటమే భవిష్యత్ ఆరోగ్యానికి మంచిదని సూచించారు.

(గమనిక: ఈ కథనం వైద్యులు అందించిన సాధారణ సమాచారం ఆధారంగా రాసినది. దీనిని ధృవీకరించడం లేదు.)



# కొబ్బరిబొండంలా ఉన్న పొట్ట ఇట్టే కరిగిపోవాల్సిందే.!

**శరీర బరువును అదుపులో ఉంచుకోవడానికి చాలా మంది రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. దైనందిన జీవితంలో కొన్ని సాధారణ అలవాట్లను మార్చుకోవడం ద్వారా సులభంగా బరువు తగ్గవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.**

డైలీ రొటీన్‌లో కొన్ని ప్రత్యేకమైన చిట్కాలను పాటిస్తే మంచి ఫలితాలు పొందవచ్చు. ఉదయం సమయంలో తీసుకునే ఆహారం నుంచి రాత్రి పడుకునే వరకు కొన్ని నియమాలను పాటించడం చాలా అవసరం. ఉదయం పూట తీసుకునే అల్పాహారంలో గుడ్లు, చియా గింజలు, అవిసె గింజలు, పీనట్ లేదా ఆల్మండ్ బట్టర్, బాదం అలాగే వాల్‌నట్స్ వంటివి ఉండేలా చూసుకోవాలి.

వీటిలో మంచి కొవ్వులు ఎక్కువగా ఉండటం వల్ల శరీరానికి తగిన శక్తి లభిస్తుంది. దీనివల్ల రక్తంలోని షుగర్ లెవెల్స్ అన్నీ అదుపులో ఉంటాయి. అలాగే రోజువారీ జీవితంలో నడకను ఒక అలవాటుగా మార్చుకోవడం ఎంతో ముఖ్యం. రోజూ పది వేల నుంచి పన్నెండు వేల స్టెప్స్ నడిస్తే శరీరంలోని అదనపు క్యాలరీలు వేగంగా బర్న్ అవుతాయి.

ఆహారంలో ఫైబర్ శాతం ఎక్కువగా ఉండేలా చూసుకోవడం బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తుంది. పీచు పదార్థం జీర్ణవ్యవస్థను మెరుగుపరచడమే కాకుండా త్వరగా ఆకలి వేయకుండా నియంత్రిస్తుంది. దీనితో పాటు రాత్రి సమయంలో భోజనం చేసే వేళలపై కూడా శ్రద్ధ పెట్టాలి.

సాధారణంగా రాత్రి నిద్రపోయేదానికంటే కనీసం నాలుగు గంటల ముందే డిన్నర్ పూర్తి చేయడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఈ చిన్నపాటి జీవనశైలి మార్పులు బరువు తగ్గాలనుకునే వారికి ఎంతగానో సహాయపడతాయి.




# హెల్త్‌కి మంచిదని పరగడుపున తులసి ఆకులు తింటున్నారా..

## వామ్మో.. వాళ్లు తింటే తిరిగి హాస్పిటల్‌కు వెళ్లాల్సిందే

భారతీయ సంస్కృతిలో తులసి మొక్కకు ప్రత్యేక స్థానం ఉంది. పూజలు, ఆధ్యాత్మిక ఆచారాలతో పాటు శతాబ్దాలుగా సంప్రదాయ ఆయుర్వేద వైద్యంలోనూ తులసిని ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా ఉదయాన్నే పరగడుపున కొన్ని తులసి ఆకులు నమిలి తింటే ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని చాలామంది నమ్ముతుంటారు. అయితే తులసి నిజంగానే అన్ని రకాల అనారోగ్యాలను దూరం చేస్తుందా? రోజూ నాలుగు ఆకులు తింటే సరిపోతుందా? అనే సందేహాలు చాలామందిలో ఉన్నాయి. తులసి ఆకుల్లో విటమిన్లు, ఖనిజాలతో పాటు యూజినాల్ వంటి వృక్ష రసాయన సమ్మేళనాలు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలో ఏర్పడే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటంలో, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. అందుకే తులసిని ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లలో భాగంగా తీసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. జీర్ణక్రియకు తులసి ఉపయోగకరమా? సంప్రదాయ వైద్యంలో తులసి ఆకులను అజీర్తి, కడుపు ఉబ్బరం వంటి స్వల్ప జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం కోసం ఉపయోగిస్తారు. అయితే తీవ్రమైన మలబద్ధకం లేదా గ్యాస్ట్రిక్ సమస్యలను తులసి మాత్రమే పూర్తిగా నయం చేస్తుందని చెప్పడానికి తగిన శాస్త్రీయ ఆధారాలు లేవు. కాబట్టి తీవ్రమైన సమస్యలు ఉంటే వైద్యులను సంప్రదించడం అవసరం. తులసిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబియల్ లక్షణాలు ఉన్నాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇవి గొంతు నొప్పి, సాధారణ జలుబు వంటి స్వల్ప సమస్యల్లో కొంత ఉపశమనం కలిగించవచ్చు. అయితే ఆస్తమా లేదా తీవ్రమైన శ్వాసకోశ ఇన్ఫెక్షన్లకు వైద్య చికిత్సకు బదులుగా తులసిని ఉపయోగించకూడదు. ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుందా? తులసిని సహజసిద్ధమైన అడాప్టోజెన్‌గా పరిగణిస్తారు. కొన్ని అధ్యయనాల ప్రకారం తులసి మానసిక ఒత్తిడి, ఆందోళన లక్షణాలను తగ్గించడంలో సహాయపడే అవకాశం ఉంది. అలాగే శరీర సహజ రోగనిరోధక వ్యవస్థకు తులసిలోని పోషకాలు తోడ్పడవచ్చని భావిస్తున్నారు. రోజూ 4 ఆకులు తప్పనిసరిగా తినాలా? ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు రోజుకు 34 తాజా తులసి ఆకులను తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉండవచ్చని ఈ నివేదిక పేర్కొంటోంది. అయితే ప్రతిఒక్కరూ తప్పనిసరిగా రోజూ నాలుగు ఆకులే తినాలనే వైద్యపరమైన నియమం లేదు. తులసిని మోతాదుకు మించి ఔషధంలా తీసుకోవడం కూడా సరైన పద్ధతి కాదు. గర్భిణులు, పాలిచ్చే తల్లులు తులసిని ఔషధ మోతాదులో తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవాలి. దీర్ఘకాలిక అనారోగ్యాలతో బాధపడుతున్నవారు లేదా క్రమం తప్పకుండా మందులు వాడేవారు కూడా అధికంగా తులసిని తీసుకోకూడదు. ముఖ్యంగా తులసి ప్రధాన వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కాదని గుర్తుంచుకోవాలి. ఆరోగ్యకరమైన ఆహారం, సమతుల్య జీవనశైలి, అవసరమైనప్పుడు సరైన వైద్య చికిత్సతో పాటు తులసిని ఉపయోగించడం మంచిది.





# ఆ పాత్ర తీరు నచ్చింది..!

'భరత్ అనే నేను' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ. ఆ సినిమా హిట్ కొట్టడంతో టాలీవుడ్‌లో మంచి క్రేజ్‌ను సొంతం చేసుకున్నది. ఆ తరువాత 'వినయ విధేయ రామ' అట్టర్‌ఫ్లాప్‌గా నిలిచినా కియారా క్రేజ్ మాత్రం ఏమాత్రం తగ్గలేదు. హిందీలో బిజీగా మారిపోయిన ఈ బ్యూటీ కేజీఎఫ్ ఫేమ్ యశ్‌తో కలిసి 'టాక్సిక్'లో జతకట్టింది. టాక్సిక్ షూటింగ్ జరుగుతున్న సమయంలో నేను గర్భవతిని. ఆ విషయం తెలిశాక మూవీ టీం మొత్తం నన్ను ఎంతో బాగా చూసుకున్నారు. హీరో యశ్ ఎంతో జాగ్రత్తగా చూసుకుంటూ సెట్‌లో నాకొక బాడీగార్డ్, బౌన్సర్‌లా మారిపోయాడు. వాళ్లందరి సహకారంతోనే నా పాత్రకు న్యాయం చేశాను. టాక్సిక్ కథ విన్నప్పుడు ఆ పాత్రను తీర్చిదిద్దిన తీరు నన్ను చాలా ఆకట్టుకుంది. ఓ యాక్టర్ కోరుకునే ప్రతిదీ అందులో ఉంది. నా కెరీర్‌లో ఇలాంటి పాత్రను పోషించగలననే ఆత్మవిశ్వాసం నాకు వచ్చిందనిపించింది. మహిళలను ఒకే మూసలో ఇరికించడం నాకు ఇష్టం ఉండదు. వాళ్ల పాత్రలు బలంగా, వాస్తవికంగా, సంక్లిష్టంగా ఉండాలని కోరుకునే వ్యక్తిని నేను.



# 18 ఏళ్ల సినీ ప్రయాణం.. అభిమానులకు నాని స్పెషల్ ప్రామిస్

టాలీవుడ్‌లో ఎలాంటి సినీ బ్యాక్‌గ్రౌండ్ లేకుండా తన స్వశక్తితో ఎదిగి స్టార్ హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కథానాయకుల్లో నేచురల్ స్టార్ నాని ఒకరు. సహజమైన నటన, విభిన్నమైన కథల ఎంపిక, తనదైన స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. హీరోగా మాత్రమే కాకుండా నిర్మాతగానూ తన అభిరుచిని చాటుకుంటున్న నాని.. తాజాగా తన సినీ ప్రయాణంలో మరో కీలక మైలురాయిని పూర్తి చేసుకున్నారు. నాని సినీ రంగ ప్రవేశం చేసి తాజాగా 18 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఆయన అభిమానులు సోషల్ మీడియా వేదికగా ప్రత్యేక పోస్టులు, ఎడిట్స్, వీడియోలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. నాని కెరీర్‌లోని కీలక చిత్రాలను గుర్తు చేసుకుంటూ.. ఆయన సాధించిన విజయాలను సెలబ్రేట్ చేశారు. ఎలాంటి గాడ్‌ఫాదర్ లేకుండా ఇండస్ట్రీలో అడుగు పెట్టి.. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత హీరోగా మారి నేచురల్ స్టార్‌గా ఎదిగిన నాని ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచింది. వరుస విజయాలతో పాటు వైవిధ్యమైన సినిమాలతో తనకంటూ ప్రత్యేకమైన మార్క్ క్రియేట్ చేసుకున్నారు. తన 18 ఏళ్ల సినీ ప్రయాణంపై నాని కూడా సోషల్ మీడియా ద్వారా స్పందించారు. 18 ఏళ్లు పూర్తవడంతో సినిమాల్లో తాను ఇప్పుడు పెద్దవాడినయ్యాననే భావనను సరదాగా వ్యక్తం చేశారు. సాధారణంగా 18 ఏళ్లు దాటితే అడల్ట్ అంటారు కదా.. అదే విధంగా టాలీవుడ్‌లో కూడా తనకు 18 ఏళ్ల వయసు వచ్చినట్లుగా నాని సరదాగా చెప్పుకొచ్చారు.అయితే ఈ సందర్భంగా ఆయన చేసిన మరో కామెంట్ అభిమానులను మరింతగా ఆకట్టుకుంది. ఇన్నేళ్లుగా తనపై అభిమానులు చూపిస్తున్న ప్రేమను ఎప్పటికీ తేలికగా తీసుకోనని నాని స్పష్టం చేశారు. తన కెరీర్‌లో అభిమానుల పాత్ర ఎంతో కీలకమనే విషయాన్ని నాని మరోసారి గుర్తు చేసుకున్నారు. తనపై ప్రేక్షకులు, అభిమానులు చూపిస్తున్న ప్రేమను తాను ఎప్పుడూ అలుసుగా తీసుకోలేదని.. భవిష్యత్తులోనూ తీసుకోనని ప్రామిస్ చేశారు.18 ఏళ్ల కెరీర్‌ను పూర్తి చేసుకున్న సందర్భంగా నాని చేసిన ఈ మాటలు అభిమానులకు బాగా కనెక్ట్ అయ్యాయి. స్టార్ హీరోగా ఎదిగిన తర్వాత కూడా అభిమానుల ప్రేమకు ఇంత విలువ ఇస్తూ మాట్లాడటంతో సోషల్ మీడియాలో ఆయనపై ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.ఇక తన 18 ఏళ్ల సినీ ప్రయాణానికి సంబంధించిన ఈ ప్రత్యేక సందర్భాన్ని నాని తన రాబోయే చిత్రం 'ది ప్యారడైజ్'కు సంబంధించిన క్లిప్‌తో పంచుకోవడం మరింత ఆసక్తిని పెంచింది. సినిమా నుంచి షేర్ చేసిన ఈ క్లిప్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది.

# ఆ రోజు హ్యాపీగా ఫీలయ్యా!



తమిళ, తెలుగు భాషల్లో హిట్ చిత్రంగా నిలిచిన 'సర్దార్'కు సీక్వెల్‌గా రూపొందిన 'సర్దార్ 2' ఈ నెల 10న ప్రేక్షకుల ముందుకురానుంది. కార్తి కథానాయకుడిగా నటించిన ఈ చిత్రానికి పీఎస్ మిత్రన్ దర్శకుడు. అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నది. ఈ సందర్భంగా శనివారం హీరో కార్తి విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఆయన మాట్లాడుతూ ' దర్శకుడు 'సర్దార్' కథ చెబుతూ..లుంగీ ధరించిన గూఢచారి అని చెప్పినప్పుడు వెంటనే కనెక్ట్ అయ్యాను. తాగే నీళ్లు వ్యాపారం కాకూడదని ఓ గూఢచారి చేసిన పోరాటంతో ఈ సినిమా తెరకెక్కింది. ఈ సీక్వెల్‌లో చర్చించిన పాయింట్ తొలిభాగం కంటే పదిరెట్లు ప్రభావవంతంగా ఉంటుంది. 'సర్దార్' మళ్లీ ఎందుకు తిరిగొచ్చాడనే గొప్ప ఆలోచనతో దర్శకుడు సీక్వెల్ కథను తీర్చిదిద్దాడు. ఆరంభం నుంచి ముగింపు వరకు అద్భుతమైన యాక్షన్ ఘట్టాలుంటాయి. ఇందులో నేను తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయంలో కనిపిస్తా. ఇద్దరూ కలిసే ప్రయాణం చేస్తారు. రెండు పాత్రలు ఒకేసారి చేయడం సవాలుగా అనిపించింది. 'సర్దార్' రిలీజ్ తర్వాత నేను ఓ చోటుకి షూటింగ్‌కు వెళ్లాను. అప్పుడు ఓ ముగ్గురు విద్యార్థులు నా కారు వెనక వస్తూ 'వాటర్‌బాటిల్ ప్లాంట్‌‌స్‌ని మా ఊళ్లోకి రానివ్వం సర్' అంటూ గట్టిగా అరిచారు. ఆ రోజు చాలా హ్యాపీగా ఫీలయ్యాను. సినిమాలోని సందేశం స్కూల్ పిల్లలకు కూడా చేరువకావడం ఆనందంగా అనిపించింది. ప్రస్తుతం తెలుగులో 'హిట్ 4' చేస్తున్నా. 'మార్షల్' సినిమా యాభైశాతం చిత్రీకరణ పూర్తిచేసుకుంది' అన్నారు.



# నిన్ను ఎవరు గుర్తుపడతారు..

ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా డెబ్యూ డైరెక్టర్ ఆదిత్య హాసన్ దర్శకత్వం వహిస్తున్న 'ఎపిక్ ఫస్ట్ సెమిస్టర్' చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఈ సినిమాని సెప్టెంబర్ 11న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో శుక్రవారం నాడు ట్రైలర్‌ను విడుదల చేశారు. ఎపిక్ ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో, నటి వైష్ణవి చైతన్య మాట్లాడుతూ వేదికపై ఉన్న అతిథులకు, మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన రష్మిక, శివ నిర్వాణ, శైలేష్, సాయి మార్తాన్, కళ్యాణ్, వినోద్ వంటి ప్రముఖులకు ఆమె పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. దర్శకుడు శివ నిర్వాణను అభినందిస్తూ, ఆయన రూపొందించిన ఇరుముడి చిత్ర విజయానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నేను మా కుటుంబంతో కలిసి సినిమాను థియేటర్లో చూశాను. ముఖ్యంగా మా అమ్మమ్మ చాలా ఎమోషనల్ అయ్యారు, సినిమా బాగా నచ్చింది. ప్రతిరోజూ మా ఇంట్లో ఇరుముడి పాటలు వినిపిస్తూనే ఉంటాయి, అని వైష్ణవి పేర్కొన్నారు. యాల యాల పాట చాలా బాగుందని, దానిని లూప్‌లో వింటున్నానని హిషాంను అభినందించారు. అలాగే వైష్ణవి తన కెరీర్ ప్రారంభ దశలో ఎదుర్కొన్న రిజెక్షన్స్, అవమానాలను గుర్తు చేసుకుంటూ ఎమోషనల్ అయ్యింది వైష్ణవి. సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టే ప్రయత్నాల్లో ఉన్నప్పుడు ఒకరు నన్ను చాలా చులకనగా చూశారు. 'అసలు నీకంటూ ఏం గుర్తింపు ఉంది.? నిన్ను ఎవరైనా గుర్తిస్తారా? గూగుల్‌లో నీ పేరు కొడితే కనీసం నీ పేరైన వస్తుందా?' అని ముఖం మీదే ఎగతాళి చేశారు. ఆ సమయంలో నా దగ్గర ఎలాంటి విజయాలూ లేకపోవడంతో ఆ మాటలు నన్ను ఎంతగానో గాయపరిచాయి. ఆ బాధను మౌనంగా భరించడం తప్ప ఏమీ చేయలేక పోయాను" అంటూ వైష్ణవి చెప్పుకొచ్చారు.

# ప్రభాస్ 'ఫౌజీ'కి ఒక్కరోజు ముందే విశ్వక్ సేన్ 'లెగసీ'.. ఈ రిలీజ్ డేట్ వెనుక అసలు ప్లాన్ ఇదేనా?







ఒక సినిమా హిట్ కావడంలో కథ, హీరో, దర్శకుడు, ప్రమోషన్స్ ఎంత ముఖ్యమో.. సరైన విడుదల తేదీ కూడా అంతే కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా పెద్ద సినిమాలు ఒకేసారి బాక్సాఫీస్ బరిలోకి దిగితే థియేటర్లు, ప్రేక్షకుల విభజన, ఓపెనింగ్స్‌పై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఇప్పుడు టాలీవుడ్‌లో అలాంటి ఆసక్తికరమైన రిలీజ్ క్లాష్‌పై చర్చ మొదలైంది. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరోగా నటిస్తున్న పొలిటికల్ యాక్షన్ డ్రామా 'లెగసీ' విడుదల తేదీని డిసెంబర్ 4గా ప్రకటించడంతో ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. దీనికి ప్రధాన కారణం.. సరిగ్గా ఒక్క రోజు ముందు, అంటే డిసెంబర్ 3న రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా మూవీ 'ఫౌజీ' ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ప్రకటించడమే. ప్రభాస్ సినిమా అంటే కేవలం టాలీవుడ్‌కు పరిమితమైన విషయం కాదు. ఆయన సినిమాలకు దేశవ్యాప్తంగా భారీ మార్కెట్ ఉండటంతో.. పెద్ద హీరోల సినిమాలు సైతం ప్రభాస్ చిత్రాలతో నేరుగా పోటీ పడేందుకు సాధారణంగా ఆలోచిస్తుంటాయి. ముఖ్యంగా పాన్‌ఇండియా స్థాయిలో భారీ అంచనాలు ఉన్న సినిమా విడుదలైనప్పుడు.. థియేటర్ల లభ్యత నుంచి ప్రేక్షకుల ఆదరణ వరకు అనేక అంశాలు ప్రభావితం కావచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో 'ఫౌజీ' విడుదలైన మరుసటి రోజే 'లెగసీ'ని తీసుకురావాలని నిర్ణయించడం ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. సాధారణంగా పెద్ద స్టార్ సినిమా విడుదలైతే దాని చుట్టుపక్కల కనీసం వారం, రెండు వారాల గ్యాప్ ఉండేలా ఇతర సినిమాలు తమ తేదీలను ప్లాన్ చేసుకుంటాయి. కానీ 'లెగసీ' విషయంలో మాత్రం కేవలం ఒక్కరోజు గ్యాప్ ఉండటం ఆసక్తిని పెంచుతోంది.

అయితే ఈ రిలీజ్ డేట్ వెనుక 'లెగసీ' మేకర్స్‌ది పక్కా వ్యూహమేననే టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న సమాచారం ప్రకారం.. 'ఫౌజీ' డిసెంబర్ 3న కచ్చితంగా విడుదల కాకపోతే, ఆ తేదీకి తమ సినిమాను తీసుకురావాలనే ఉద్దేశంతో 'లెగసీ' టీమ్ ముందుగానే డిసెంబర్ 4పై కర్చీఫ్ వేసిందనే చర్చ జరుగుతోంది.అంటే 'ఫౌజీ' అనుకున్న తేదీ నుంచి ఏదైనా కారణంతో వాయిదా పడితే.. వెంటనే ఆ డిసెంబర్ వీకెండ్‌ను తమకు అనుకూలంగా మార్చుకోవాలనే ఆలోచన ఉండొచ్చని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.అయితే ఇది ప్రస్తుతం వినిపిస్తున్న ఇండస్ట్రీ టాక్ మాత్రమే. 'లెగసీ' టీమ్ అధికారికంగా ఈ వ్యూహంపై ఎలాంటి వివరణ ఇవ్వలేదు.ఒకవేళ ప్రభాస్ 'ఫౌజీ' అనుకున్నట్టుగానే డిసెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదలైతే, మరుసటి రోజే 'లెగసీ'ని విడుదల చేయడం అంత సులభం కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

Printed and Published, Editor & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at Sri Muktheswara Publications, Plot No. 31, Mallikarjuna Nagar Colony, Sagar Ring Road, Bairamal Guda, Hyderabad-500079, Dist. Rangareddy, Telangana. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com